NAZARAT NASHR-O-ISHA'AT (Publication Department) (నజారత్ నష్రో ఇషాఅత్ ఖాదియాన్)
Ph: +91-1872-500970, Fax: 500971, +91-9872389575, Email : qadian21@yahoo.com

**నిస్సందేహముగా వ్యక్తులు త్యాగములు చేయవలసి వచ్చును. కాని అల్లాహ్ నాటిన జమాఅత్ వృక్షము అల్లాహ్ దయతో పెరుగును, ఫలములందించును. ఇన్షాఅల్లాహ్. ఈ అగ్నిని రాజేసే వారు తామే ఆ అగ్నిలో ఆహుతులైనట్లు చూచుకొందురు లేదా మరో రకంగా అల్లాహ్ వారిని నాశనము చేయును.**

*హజ్రత్ అమీరుల్ మొమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ 01.08.2014 తేదీన మస్జిద్ బైతుల్ ఫుతూహ్ - లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా అనంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ ఈ క్రింది సూక్తులను పఠించి అనువాదము చదివిరి.

وَالسَّمَآءِ ذَاتِ الْبُرُوْجِ ① وَالْيَوْمِ الْمَوْعُوْدِ ② وَشَاهِدٍ وَّمَشْهُوْدٍ ③ قُتِلَ اَصْحٰبُ الْاُخْدُوْدِ ④ النَّارِ ذَاتِ الْوَقُوْدِ ⑤ اِذْ هُمْ عَلَيْهَا قُعُوْدٌ ⑥ وَّهُمْ
عَلٰى مَا يَفْعَلُوْنَ بِالْمُؤْمِنِيْنَ شُهُوْدٌ ⑦ [۸۵:۷] وَمَا نَقَمُوْا مِنْهُمْ اِلَّآ اَنْ يُّؤْمِنُوْا بِاللّٰهِ الْعَزِيْزِ الْحَمِيْدِ ⑧ [۸۵:۸]
الَّذِيْ لَهٗ مُلْكُ السَّمٰوٰتِ وَالْاَرْضِ ؕ وَاللّٰهُ عَلٰى كُلِّ شَيْءٍ شَهِيْدٌ ⑨ اِنَّ الَّذِيْنَ فَتَنُوا الْمُؤْمِنِيْنَ وَالْمُؤْمِنٰتِ ثُمَّ لَمْ يَتُوْبُوْا فَلَهُمْ عَذَابُ
جَهَنَّمَ وَلَهُمْ عَذَابُ الْحَرِيْقِ ⑩ اِنَّ الَّذِيْنَ اٰمَنُوْا وَعَمِلُوا الصّٰلِحٰتِ لَهُمْ جَنّٰتٌ تَجْرِيْ مِنْ تَحْتِهَا الْاَنْهٰرُ ؕ ذٰلِكَ الْفَوْزُ الْكَبِيْرُ ⑪

(అల్‌బురూజ్ : 2-12) అనువాదము : బురుజులు గల ఆకాశపు ప్రమాణము. వాగ్దానపు దినముది. ఒక సాక్ష్యమిచ్చువానిది. సాక్ష్యమివ్వబడుదానిది. కందకముల వారు నాశనమొనరించబడుదురు. అనగా ఎక్కువ ఇంధనము గల అగ్నివారు. వారు దాని చుట్టు కూర్చొని వున్నప్పుడు. వారు విశ్వాసులతో చేయుదానికి వారు సాక్ష్యులుగా నుందురు. శక్తి మంతుడు, ప్రశంసలకర్హుడైన అల్లాహ్‌ను వారు విశ్వసించినందులకు మాత్రమే వారు వారితో వైరము పెట్టుకొందురు. భూమ్యాకాశముల ప్రభుత్వమతనిదే. అల్లాహ్ ప్రతి దానికి సాక్ష్యుడు. నిశ్చయముగా విశ్వాస పురుషులను, విశ్వాస స్త్రీలను ఉపద్రవమునకు గురిచేసినవారు పశ్చత్తప్తులై క్షమాపణ కోరనిచో వారి కొరకు నరకపు శిక్షా గలదు. వారి కొరకు అగ్ని శిక్ష విధించబడి వున్నది. నిశ్చయముగా విశ్వాసమునవలంభించి, సత్కార్యములొనరించు వారి కొరకు తీరములలో పంటకాలువలు ప్రవహించు స్వర్గములు గలవు. చాలా గొప్ప విజయమిది.

గుజ్రాన్‌వాలాలో అహ్మదీయులతో జరిగిన సంఘటనల దృశ్యమునకు నేను పఠించిన ఈ సూక్తులు ప్రతిరూపముగా గలవు. ఇది అహ్మదియ్య, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం సత్యమునకు ఒక నిదర్శనము. అహ్మదీయులపై జరుగుచున్న హింస, ప్రత్యేకముగా తమ పండితులు, రాజకీయ నాయకులు, అహ్మదియ్య జమాఅత్ వ్యతిరేకములో తమ ప్రభుత్వ ప్రవర్తన, ఆచరణ వాస్తవికత న్యాయమును కోరు ముస్లిములు బురూజ్ అధ్యాయమును గమనించినచో స్పష్టమగును. తద్వారా వారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంను విశ్వసించి, క్రూరులు లేదా వారి అనుచరులు అహ్మదీయులపై చేయుచున్న హింసకు దూరమగుదురు. కాని అల్లాహ్ వచనమును అర్థము చేసుకొనుటకు కూడ ఒక అల్లాహ్ అవతారుని అవసరము గలదు. కాని వీరు అతని మాటను వినుటకు సిద్ధముగా లేరు. అందుకే హింసలలో రెచ్చిపోవు చున్నారు. ఈ సూక్తులను సంక్షిప్తముగా నేను ఇచట వివరింతును. ఖగోళ శాస్త్రజ్ఞులు సూచించే 12 నక్షత్రములు లేదా గ్రహములు గల ఈ బురుజుల ఆకాశపు ప్రమాణము ఇచట చేయబడినది. ఇస్లాం చరిత్రకు సంబంధించిన

ఆధ్యాత్మిక 12 బురుజుల ప్రస్తావన ఇచట పోలిక రూపంలో గలదు. అనగా 12 మంది సంస్కర్తలు. సూర్యాస్తమయం తర్వాత ఇస్లాం ఆకాశముపై తమ కాంతిని కొంత కాలము వరకు వెదజల్లిరి. ఈ కాలము గురించి హదీసులు కూడ గలవు. గత పండితులు కూడ తెలిపిరి. కాని విచిత్రమేమనగా 12 శతాబ్దములలో 12 సార్లు అంధకార కాలము లేదా జ్యోతి కిరణాలను వ్యాపింపజేయుటకు అల్లాహ్ పంపిన వారిని ముస్లిములు విశ్వసించెదరు. కాని అల్లాహ్ వచనము وَالْيَوْمِ الْمَوْعُوْدِ వాగ్దానమివ్వబడిన దినపు ప్రమాణము చేసి 13వ శతాబ్దములో ఈ తమ వాగ్దానము మేరకు ఆ సంస్కర్తను పంపినప్పుడు నిరాకరించడం మొదలు పెట్టిరి. మరల అల్లాహ్ ఇట్లు తెలిపెను. ఆ వాగ్దానమివ్వబడిన దినమున అనగా మసీహ్ మౌవూద్ కాలములో నిస్సందేహముగా ఇస్లాం మరల జీవించును. ఇస్లాం నూతన జీవిత కాలము మొదలగును. కాని మసీహ్ మౌవూద్‌ను విశ్వసించిన విశ్వాసులు భారీ మొత్తములో త్యాగములు సమర్పించవలసి యుండును. ఇట్లనెను. قُتِلَ اَصْحٰبُ الْاُخْدُوْدِ కందకముల వారు నాశనము చేయబడుదురు. النَّارِ ذَاتِ الْوَقُوْدِ అనగా అధిక ఇంధనము గల వారు. اِذْ هُمْ عَلَيْهَا قُعُوْدٌ వారు దాని చుట్టు కూర్చొని వుందురు. ఇటువంటి వ్యతిరేకతలు ఎదురగునని ఇందులో వ్యతిరేకుల దృశ్యము చూపబడెను. ఈ అగ్ని రాజేయబడును. వారు దీని చుట్టు కూర్చొందురు కూడ. అది జరుగును. కాని చివరి ఫలితముగా వ్యతిరేకులు దురంతమునకు గురగుదురు. వారు నాశనమొనర్చబడుదురు. కాని ఒక సుదీర్ఘ కాలము వరకు విశ్వాసులు భయంకర హింసలకు గురిచేయబడుదురు. ఇస్లాం అభివృద్ధి మనతో ఒకటి కోరునని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం కూడ ఈ విషయమును సూచించిరి. అనగా అది మరణమును కోరును. అధిక ఇంధనము గల అగ్ని మీకు వ్యతిరేకముగా రాజేయబడునని ఈ సూక్తులలో తెలుపబడెను. ఈ అగ్నిలో పదే పదే ఇంధనము వేయబడును. ఈ అగ్నిని రాజేసే వారు చుట్టు కూర్చొని తమాషా తిలకించెదరు. వీరు తమ దృష్టిలో కొన్ని ఏర్పాట్లు చేసుకొందురు. అనగా కందకములు త్రవ్వి ఆ విశ్వాసులను నలు వైపుల చుట్టుముట్టి అగ్ని రాజేయుదురు. నిస్సందేహముగా అగ్ని బాధలను భరించవలసి వచ్చును. కాని అంతిమ ఫలితముగా విశ్వాసులను చుట్టుముట్టి అగ్నిలో అహుతి చేయుటకు ప్రయత్నించు వారే స్వయముగా నాశనమగుదురని అల్లాహ్ ముందే తెలిపెను. అతి నిర్లజ్జత ఈ క్రూరుల ముఖము నుండి, వారి నడవడి, వారి నినాదాలతో స్పష్టమగుట ఈ సంఘటనకు సంబంధించిన వీడియో చిత్రముల ద్వారా తెలియును. కాని విచారకర అంశమేమనగా ఇదంతయు అల్లాహ్ అతని ప్రవక్త నామమున జరుగుచున్నది. اِذْ هُمْ عَلَيْهَا قُعُوْدٌతో వీరు స్థిరముగా కూర్చొందురని తెలియును. శిక్షించు ప్రణాళికలను పొడిగించుటకు కృషి చేయుదురు. ఖువూద్ అనగా కూర్చొనుట. ఇదొక సామెత. ఒక వస్తువుపై కూర్చొనుట అనగా దీర్ఘ కాలము వరకు ఆ పనిని చేయుటయే.

వీరి అసత్యపు, మోసపు, బాధల పరంపర కొనసాగుచున్నది. వ్యతిరేకులు పుట్టుచుందురు కావున సుదీర్ఘ కాలము వరకు ఇది కొనసాగును కావచ్చు. వారు అసత్యమాడుచున్నారని వీరి పండితులకు తెలుసు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ప్రకటనను రద్దు చేయుటకు అసత్యాలు సృష్టించడము తప్ప వీరి వద్ద ఎలాంటి నిదర్శనము లేదు. ఈ రోజులలో పాకిస్తాన్‌లో ప్రతి నగరము, వీధిలో అసత్యముతో కూడిన అహ్మదియ్య సంస్థకు వ్యతిరేకముగా ప్రకటనలు అతికించబడినవి. వారు ప్రభుత్వ భవనములు తుదకు హైకోర్టు భవనములపై ఇటువంటి తప్పుడు విషయాలను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు

వస్సలాంనకు లేదా జమాఅత్ విశ్వాసాలకు అంటగట్టినారు. ఇది పరిమితులు దాటినది. జమాఅత్ విశ్వాసాలకు ఎలాంటి సంబంధము లేని ఈ విషయములను అంటగట్టి ప్రజలను రెచ్చగొట్టుదురు. వీరి ఈ వ్యతిరేకతల వల్లనే జమాఅత్‌కు సంతృప్తి కలిగించుచు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లనిరి.

"మీరు అల్లాహ్ హస్తముతో నాటబడిన బీజము. కావున మీరు వృథా చేయబడుదురని ఊహించకుము. ఈ బీజము పెరుగును, వ్యాపించును, నలువైపుల దీని శాఖలు వెలువడును, ఒక పెద్ద వృక్షమగునని అల్లాహ్ నుడివెను. అల్లాహ్ మాటను విశ్వసించి, మధ్యలో సంభవించే ఆపదలతో భయపడని వారికి శుభాకాంక్షలు". నిస్సందేహముగా వ్యక్తులు త్యాగములు చేయవలసి వచ్చును. కాని అల్లాహ్ నాటిన జమాఅత్ వృక్షము అల్లాహ్ దయతో పెరుగును, ఫలములందించును. ఇన్షాఅల్లాహ్. ఈ అగ్నిని రాజేసే వారు తామే ఆ అగ్నిలో ఆహుతులైనట్లు చూచుకొందురు లేదా మరో రకంగా అల్లాహ్ వారిని అంతము చేయును. قُتِلَ اَصۡحٰبُ الۡاُخۡدُوۡدِ ఇదొక బవిష్యవాణి. అహ్మదియ్య జమాఅత్ పక్షమున పూర్తగుచున్నది, పూర్తగును కూడ. వీరు నాశనమగుచూనే వుందురు. ఈ హింసలతో పాటు ఈ బవిష్యవాణి కూడ పదే పదే పూర్తగును. వీరు తమ హింసలను వీడక పదే పదే హింసలకు పాల్పడుదురు. కాని అల్లాహ్ హస్తముతో నాటబడిన వృక్షము పెరుగుచూనే పోవును. ఇన్షాఅల్లాహ్. అహ్మదియ్య జమాఅత్ 125 సం॥ల చరిత్ర, జరుగుచున్న ఈ అభివృద్ధిని చూసి ఇది మానవ కార్యము కాదు దైవ కార్యమని వీరికి గునపాఠము కలుగవలెను. అల్లాహ్ కార్యములో జోక్యము చేసి దానిని నిరోధించుటకు ప్రయత్నించి దైవ ప్రకోపమునకు మాత్రమే గురగుచున్నారు. వీరి కొరకు విధించిన అంతము వీరికి తెలియదు. అల్లాహ్ ఇట్లు నుడివెను.

اِنَّ الَّذِیۡنَ فَتَنُوا الۡمُؤۡمِنِیۡنَ وَ الۡمُؤۡمِنٰتِ ثُمَّ لَمۡ یَتُوۡبُوۡا فَلَہُمۡ عَذَابُ جَہَنَّمَ وَ لَہُمۡ عَذَابُ الۡحَرِیۡقِ ؕ﴿۱۱﴾

అనగా నిశ్చయముగా విశ్వాస పురుషులను, విశ్వాస స్త్రీలను ఉపద్రవమునకు గురిచేసినవారు పశ్చత్తప్తులై క్షమాపణ కోరనిచో వారి కొరకు నరకపు శిక్షా గలదు. వారి కొరకు అగ్ని శిక్ష విధించబడి వున్నది. అల్లాహ్ ఇట్లు నుడివెను. నిశ్చయముగా విశ్వాస పురుషులను, విశ్వాస స్త్రీలను శిక్షించు లేదా శిక్షించుటకు ప్రయత్నించు వారు అగ్నిని రాజేసి వారిని రక్షించుటకు ఎవరు రాకూడదని దానిపై నిఘా వుంచు వారి కొరకు నరకపు శిక్ష గలదు.

అల్లాహ్ ఇట్లనును. నా వైభవము, ఏకత్వ స్థాపన కొరకు నా అంతిమ ప్రవక్త గౌరవము, గొప్పతనము కొరకు పొద్దస్తుమానం కృషి చేయుచున్న వారిని ఉపద్రవమునకు గురి చేయుచున్న, బాధ పెడుచున్న, వారి శరీరములను ఆహుతి చేయుచున్న లేదా వారి గృహములను ఆహుతి చేయుచున్న లేదా వారి వైపు తప్పుడు విషయములను సూచించుచు వారి హృదయములను ఆహుతి చేయుచున్న వారిని నేను వదలను. వారు పశ్చత్తాపపడనిచో వారిని నిశ్చయముగా నరకపు శిక్షలో పడ వేయుదును. అల్లాహ్ పశ్చత్తాపమును ఆమోదించును, క్షమించును. ఈ క్రూరులు, ఆహుతి చేయువారి అంతమెలా వుండునో అల్లాహ్ మనకు తెలిపెను. అటులనే విశ్వసించే వారికి త్యాగముల బదులు బహుమానముల తృప్తి కలిగించుచు ఇట్లనెను.

اِنَّ الَّذِیۡنَ اٰمَنُوۡا وَ عَمِلُوا الصّٰلِحٰتِ لَہُمۡ جَنّٰتٌ تَجۡرِیۡ مِنۡ تَحۡتِہَا الۡاَنۡہٰرُ ۬ؕ ذٰلِکَ الۡفَوۡزُ الۡکَبِیۡرُ ﴿ؕ۱۲﴾

అనగా నిశ్చయముగా విశ్వాసమునవలంబించి, సత్కార్యములొనరించు వారి కొరకు తీరములలో పంటకాలువలు ప్రవహించు స్వర్గములు గలవు. చాలా గొప్ప విజయమిది. శత్రువులు అగ్ని పరంపరను

ప్రారంభించి దానిని ఎవరు చల్లార్చకూడదని పర్యవేక్షించు చుండిరి. కాని అల్లాహ్ ఇట్లనును. ఈ బాధితుల కొరకు నేను స్వర్గమును సిద్ధము చేసితిని. దాని తోటలు ఎట్లుండుననగా వాటి శాఖలు పరస్పరము కలిసియున్నవి. వాటి నీడలు చల్లగా వున్నవి. వాటి క్రింద నదులు ప్రవహించుచున్నవి. ఆహుతి చేయువారి అంతము, విశ్వాసుల అంతములో ఈ స్పష్టమైన భేదము గలదు. ఈ హింసలకు విరుద్ధముగా సహాయము కొరకు గతములో కూడ అల్లాహ్ ముందు మోకరిల్లే వారము, నేడు కూడ అతని ముందే మోకరిల్లుదుము.

అన్ని విధాలా ఫలితములు అల్లాహ్ సహాయమును సూచించడమనగా ప్రతి విషయమునకు అంతర్గత, బాహ్యముగా వివిధ కోణములు గలవు. అల్లాహ్ నుడివినట్లు ఈ అగ్నిని రాజేయు ఫలితముగా రాజేయువారికి మండుచున్న శిక్ష విధింతును, నరకపు శిక్ష కూడ ఇత్తును. కాని ఈ అగ్నితో నష్టము కలుగుచున్న విశ్వాసులకు చల్లని, నీడ గల స్వర్గములు గలవు. మన ఈ అమరులు కూడ అల్లాహ్ వద్ద స్వర్గములలో విహరించుచున్నారు. త్యాగము చేయువారందరు అమ్మాయిలు, స్త్రీలు కావడం అహ్మదియ్య చరిత్రలో ఇది ప్రధమ సందర్భము కాబోలు. వారిలో ఒక్క పురుషుడు లేడు. ఈ అమాయకుల త్యాగములు వారిని (వ్యతిరేకులను) నరకమునకు దగ్గరగా చేయుచున్నవి. వీరెప్పుడు వృధా చేయబడరు. ఇన్షాఅల్లాహ్. ఈ సంఘటన నివేదిక ప్రకారము వివరాలను మీ ముందు ప్రస్తావింతును.

అమరులైన ఈ స్త్రీలలో గౌ॥ క్రీ.శే. మునీర్ అహ్మద్ గారి భార్య బుష్రా బేగం వున్నారు. గౌ॥ ముహమ్మద్ బూటా గారి కూతుర్లు చి॥ హిరా తబస్సుమ్, కాయినాత్ తబస్సుమ్ వున్నారు. వివిధ చోట్ల ఈ సంఘటనను అందరూ వినేవున్నను నేను కూడ వివరింతును. 27 జూలై 2014 తేదీన కచ్చిపంప్ అరఫాత్ కాలోని గుజ్రాన్‌వాలాలో క్రూరులైన అహ్మదియ్య వ్యతిరేకులు అహ్మదీయుల గృహములపై దాడి చేసిరి. గృహములను ఆహుతి చేసిరి. తద్వారా కీ.శే.మునీర్ అహ్మద్ గారి భార్య బుష్రా బేగం వయసు 55 సం॥లు, ముహమ్మద్ బూటా గారి అమ్మాయిలైన ఇద్దరు పిల్లలు చి॥ హిరా తబస్సుమ్ వయసు 6 సం॥లు, కాయినాత్ తబస్సుమ్ వయసు 8 నెలలు నేను తెలిపినట్లు అమరులైరి. انا للہ وانا الیہ راجعون దీని వివరాలిట్లు గలవు. సంఘటన జరిగిన రోజు అమరులైన స్త్రీ కుమారుడు గౌ॥ ముహమ్మద్ అహ్మద్ గారు ఇఫ్తారి తర్వాత ఒక సమీప క్లీనిక్‌లో మందులు తీసుకొనుటకు పోయిరి. వారి చిన్నాన్నను కొందరు అడ్డగించినట్లు వారక్కడ చూసిరి. విషయమేమిటని అడగగా వారిని కూడ దుర్భాలాషడడం మొదలు పెట్టిరి. మీలో ఒక యువకుడు పేస్‌బుక్‌లో ఖానాకాబా చిత్రమును అవమానపర్చెనని ఆరోపించిరి. నవూజుబిల్లాహ్. బదులుగా మేమిట్లు ఆలోచించనే లేమని అనిరి. అప్పుడు ఈ విషయము సద్దుమనిగెను. ఏ వైద్యుని క్లీనిక్ ముందు ఈ సంఘటన జరిగినదో వారు ముహమ్మద్ బూటా, ఫజల్ అహ్మద్ గారికి ఇక్కడ ప్రజలు గుమికూడుచున్నారు, ర్యాలీ రూపంలో వచ్చి మీ గృహములపై దాడి చేయుటకు వచ్చుచున్నారు, వ్యాపారస్తుల సంఘము తరపున కూడ దుకాణాలు మూసివేసి గుమికూడవలెనని ప్రకటన చేయబడెనని ఫోన్ చేసి చెప్పిరి. ఇదొక రచించిన ప్రణాళికయే. ఈ విషయము తెలియగానే 15 కుటుంబముల వ్యక్తులు తమ గృహముల నుండి వెళ్ళిపోయిరి. కాని ముహమ్మద్ బూటా గారి, ఇతర రెండు కుటుంబాలు అనగా సదర్ జమాఅత్ ముహమ్మద్ అష్రఫ్, వారి సోదరుని కుటుంబీకులు ఇంకా ఇంట్లోనే వుండగా రాత్రి 8.30 గం॥లకు ర్యాలీ వచ్చి దాడి చేసెను. అహ్మదీయుల గృహముల వద్దకు వచ్చి గట్టిగా నినాదాలు చేసిరి. ఫైరింగ్ కూడ చేసిరి. అటులనే మూసివున్న తలుపులను ధ్వంసము చేయడము మొదలు పెట్టిరి. ఒక ప్రణాళిక ప్రకారము అన్ని వైపుల నుండి దాడి చేసిరి. ఈ

సంఘటన తర్వాత సదర్ జమాఅత్ గారు ఎస్.ఎచ్.ఓ పీపుల్స్ కాలనీకి ఫోన్ చేసి తెలిపిరి. బదులుగా అతడిట్లనెను. నేను స్వయముగా పోలీస్ బృందముతో సంఘటన స్థలంలో వున్నాను. దాడికి పాల్పడుచున్న వారిని మాట్లాడుటకు నా వెంట తీసుకెల్లుచున్నాను. కాని యదార్థమేమనగా వారిని అతడు తన వెంట తీసుకెళ్ళలేదు. ఇంతలోనే క్రూరులు మరల దాడి చేసిరి. వారి వద్ద సుత్తెలు, ---, ఆయుధములన్ని యుండెను. వారితో ఇంకొక గుంపు వచ్చి చేరెను. వచ్చి రాగానే విద్యుత్తు మీటర్లు విరగ్గొట్టి వైర్లు కత్తిరించిరి. భయంకర పరిస్థితుల వలన సదర్ జమాఅత్ వారి సోదరుని కుటుంబీకులు అహ్లెఖురాన్ అయిన పొరుగు వారిట్లో ఇంటిపై నుండి ఆశ్రయము పొందిరి. వారు గుణవంతులైనందున ఆశ్రయమిచ్చిరి. బూటా ముహమ్మద్ గారి, వారి సోదరుడు ఫజల్ అహ్మద్ గారి కుటుంబీకులు తమ గృహపు పై అంతస్తులోని ఒక గదిలో బంధీలైరి. ఇంతలోనే ఈ క్రూరులు ఇంట్లోకి ప్రవేశించి ఈ పదకొండు స్త్రీలు, పిల్లలు ఆశ్రయము పొందిన పై అంతస్తు గది తలుపును ధ్వంసము చేయుటకు ప్రయత్నించిరి. తలుపు విరగక పోవడంతో లోపలి నుండి కూడ తెరుచుకోకుండా సీల్ అగుటకు గది తాళంలో ఏల్ఫీ పోసిరి. తలుపు, గది కిటికీల అద్దాలను ధ్వంసము చేసిరి. ప్లాస్టిక్ ఇతర వస్తువులను ప్రోగు చేసి తలుపు, కిటికీకి ఎదురుగా కాల్చిరి. ఈ అగ్ని విషపూరిత పొగ తలుపు క్రింది నుండి, విరిగిన కిటికీ నుండి లోపలికి పోయినది. ఈ క్రూరులు ఆహుతి చేసిన తర్వాత కిటికీ నుండి అవహేళనగా లోపలి వారికి చేతులు ఊపుచూ వీడ్కోలు పలికి వెళ్ళిపోయిరి. అందులో పదకొండు స్త్రీలు, పిల్లలు చిక్కుకొనిరి. పొగ వలన శ్వాస ఆడక బుష్రా బేగం వారి మనవరాళ్ళు హిరా తబస్సుమ్, కాయినాత్ తబస్సుమ్ అమరులైరి. انا للہ وانا الیہ راجعون. క్రూరులు ఎంత కోపోద్రిక్తులైరనగా క్షతగాత్రులను తీసుకుపోవుటకు, అగ్నిని ఆర్పుటకు వచ్చిన ఫైర్ బ్రిగేడ్, ఆసుపత్రి నుండి వచ్చిన అంబులేన్స్ మరొక అత్యవసర అంబులేన్స్‌ను కూడ వారు సంఘటన స్థలం నుండి వెళ్ళగొట్టిరి. క్రూరులందరు గృహములను ఆహుతి చేయుచు నృత్యము కూడ చేసిరి. సంఘటన స్థలంలో దీనినంతటిని పోలీసులు నిశ్చబ్దముగా నిలబడి చూస్తుండి పోయిరి. కోపోద్రిక్తులైన వ్యక్తులను నిరోధించుటకు ప్రయత్నించ లేదు.

ఈ దు:ఖర సంఘటనలో అమరులైన గౌ॥ బుష్రా బేగం వంశములో వారి తాత (తండ్రి తరపున) గౌ॥ షహాబుద్దీన్ ఆఫ్ లోధి నంగల్ ద్వారా అహ్మదియ్య జమాఅత్ చేరినది. ద్వితీయ ఖలీఫా హయాంలో బైఅత్ చేసి అహ్మదియ్య సంస్థలో చేరు అనుగ్రహము కల్గినది. ఆమె వివాహము మునీర్ అహ్మద్ గారితో గుజ్రాన్‌వాలాలో జరిగినది. 1976లో మరల ఇక్కడికి వచ్చిరి. వారి భర్త మునీర్ అహ్మద్ గారు ఆరు నెలల క్రితము మృతి చెందిరి. ఇతర అమరులు హిరా తబస్సుమ్, కాయినాత్ తబస్సుమ్ వారి మనవరాళ్ళు. (కుమారుని కూతుర్లు) అమరులైన ఈమె ఐదు పూటలు నమాజ్, తహజ్జుద్ చేయువారు. కలిసిమెలిసి వుండేవారు. సానుభూతి పరులు, అతిథి మర్యాదలు చేయువారు ఉత్తమ ప్రవర్తనలు కలిగి వుండిరి. జంతువులు, పక్షులకు గింజలు, ఆహారమందించుట వారి దిన చర్య. ఎలాంటి పదవి లేకున్నను ఎప్పుడు ఎక్కడ సంస్థ సేవ అవసరమున్నను తక్షణమే వచ్చేవారు. అమరులయ్యే ఒక రోజు ముందు వీధిలో ఇఫ్తారి కూడ చేయించిరి. అమరత్వం పొందిన హిరా తబస్సుమ్ గృహములకు వెళ్ళి ఇఫ్తారి కూడ పంచి పెట్టను.

గుజ్రాన్ వాలా అమీర్ గారిట్లు తెలిపిరి. మొత్తం కుటుంబమే మంచి, గొప్ప విశ్వసనీయత, జమాఅత్ పట్ల అభిమానము గల వారైరి. వీరి వల్లనే వీరి వీధిని ప్రాంతముగా చేయబడెను. వారక్కడ నమాజ్ కేంద్రమును కూడ ఏర్పాటు చేసిరి. చందా ఇతర జమాఅత్ పిలుపులలో అహమికతో పాల్గొనేవారు. అన్ని విధాలా ప్రతి

జమాఅత్‌తో అన్ని వైపులా ప్రతి క్షణము జమాఅత్‌కు సహకరించుట, విధేయతలో ముందుండేవారు. అమరురాలు తన వెనుక ముగ్గురు కుమారులు, ఇద్దరు కూతుర్లను వదిలిపోయిరి. ఒక కుమారుడు ముహమ్మద్ బూటా ఇక్కడే వున్నారు. వీరి ఇద్దరు కుమార్తెలు అమరులైరి. ఇతర ఇద్దరు కూతుర్లు వున్నారు. వారి తల్లి, తండ్రి, ఐదు సం॥ల ఒక సోదరుడు అతావుల్ వసీ వున్నారు. మూడు సం॥ల ఒక సోదరి కూడ గలదు.

పరస్పరము బంధువులైన 18 కుటుంబములు ఈ ప్రాంతములో గలవు. ఇప్పుడు రబ్వాలో వున్నారు. దాడులు చేసినవారు సామాగ్రితో సమా ఆరు గృహములను కాల్చివేసిరి. అవి ముహమ్మద్ అఫ్జల్ గారి, అష్రఫ్ గారి, బూటా గారి, సలీమ్ గారి, ఖలీల్ గారి, ఫేరోజ్ గారి గృహములు. ఇంకా మాస్టర్ బషీర్ గారి, ముబష్షిర్ గారి రెండు గృహములను ధ్వంసము చేసి కేవలము సామాగ్రి తీసి కాల్చివేసిరి. ఇంతే కాక ఐదుగురు అహ్మదీయుల దుకాణాలను పూర్తిగా దోచుకొని కాల్చివేసిరి. నమాజ్ కేంద్రములో కూడ గల పవిత్ర ఖురాన్‌లను ఇతర సంస్థ పుస్తకములను ఇతర సామాగ్రిని కాల్చిన తర్వాత నమాజ్ సెంటర్‌ను కూడ తగులబెట్టి షహీద్ చేసిరి. వీరి హింసల సంక్షిప్త కథ లేదా పరిస్థితులు ఇట్లు గలవు. వీరు పశ్చత్తాప పడనిచో నరకపు శిక్ష లేదా ముందుచున్న శిక్ష వీరి కొరకు విధించబడి యున్నదని అల్లాహ్ తెలిపెను. అవిశ్వాస నాయకులను శిక్షించుటకు అల్లాహ్ త్వరలో తగు ఏర్పాట్లు చేయుగాక! ఈ కాల్చివేసిన వారిలో ముందున్న వారిని కూడ శిక్షించుటకు తగిన ఏర్పాట్లు చేయుగాక! ఈ అమరుల స్థాయిని అల్లాహ్ ఎలాగు పెంచును. వీరికి చెందిన వారికి కూడ, పిల్లలు, సోదరీమణులను నుండి దూరము చేయబడిన అమాయక తల్లితండ్రులను, సోదరీ, సోదరిమణులకు ప్రత్యేకముగా అల్లాహ్ సహనము, స్థైర్యము కలిగించు గాక! క్షతగాత్రులందరికి కూడ అల్లాహ్ త్వరగా సంపూర్ణ స్వస్థత కలిగించుగాక! వారి ఆర్థిక నష్టమును కూడ తన దయతో పూరించు గాక! గతము కంటే ఎక్కువ అనుగ్రహించుగాక! (ఆమీన్)

☼☼☼☼☼

*Telugu Translation by : Hafiz Syed Rasool Niyaz,*
*Telugu Desk, Ahmadiyya Mohalla, P.O.:Qadian, Dist:Gurdaspur, Pin:143 516, Punjab*